www.aksharadarbar.com

శుక్రవారం 10, మే 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :83 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

కాంగ్రెస్ రాష్ట్రాన్ని దోచుకొంటున్నది

- కాళేశ్వరం పేరిట బీఆర్ఎస్ లూటీ చేసింది
- ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజం

04

పోటా పోటీ

02



రాష్ట్రంలో హోరెత్తించిన ప్రధాన పార్టీల అగ్రనేతల సుడిగాలి పర్యటనలు

రేపటి సాయంత్రంతో ముగియనున్న ఎన్నికల ప్రచారం

తెలంగాణలో లోకసభ ఎన్నికల ప్రచారానికి శనివారంతో తెరపడనుంది. రాష్ట్రంలోని 17పార్లమెంటు స్థానాలపై ప్రధాన పార్టీలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా జాతీయ స్థాయి నేతలు పోటాపోటీగా తెలంగాణలోని పలు జిల్లాల్లో ప్రచార సభలు నిర్వహించాయి. బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పర్యటించారు. కాంగ్రెస్ క్యాండెట్ల గెలుపు కోసం ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వివిధ రాష్ట్రాల నేతలు జోరుగా తెలంగాణలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నేతల విజయం కోసం ఆ పార్టీ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టి గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారంలో భాగంగా ప్రజలను ఆకర్షించడానికి ఫీట్లు ప్రదర్శించారు. అభ్యర్థుల విజయం కోసం వారి వారి కుటుంబ సభ్యులు గ్రామాల్లో పర్యటించి చమటోడ్చారు. మండుటెండలోనూ ఓట్ల కోసం ఓటర్లను కలిశారు. శని, ఆదివారాలు పార్టీలకు కీలకంగా మారాయి.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

- రాష్ట్రాన్ని చుట్టేసిన మోడీ, అమిత్ షా, రాహుల్, ఖర్గే, రేవంత్, కేసీఆర్
- సభలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లతో హోరెత్తిన క్యాంపెయిన్
- క్షేత్రస్థాయిలో ఓటర్ల వద్దకు ఆయా పార్టీ శ్రేణులు
- ప్రచారం పర్వంలో అభ్యర్థుల కుటుంబ సభ్యులు సైతం
- మెజార్టీ స్థానాల్లో త్రిముఖ పోరు
- సోషల్ మీడియా ముఖ్య భూమిక
- అంతర్గత పోరుతో కాంగ్రెస్ లో టెన్షన్
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- సోమవారం పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు

- కడియం చరిత్ర ఇక కంచికే
- నన్ను నిండు మనసుతో ఆశీర్వదించండి
- వరంగల్ పార్లమెంట్ స్థానం బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్
- గ్రామాల్లో సుడిగాలి పర్యటన

04

శ్రీహరికి పుట్టగతులు ఉండవు

నా వ్యక్తిత్వం దెబ్బతిసే విధంగా మాట్లాడే ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పుట్టగతులు ఉండవని, ఈ ఎన్నికల్లో కడియం శ్రీహరి చరిత్ర కంచికేనని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. 'ఇన్నాళ్లు ప్రజలను ప్రలోభాలకు గురి చేసి గద్దె మీద కూర్చున్నావు. ఇప్పుడు అదే ప్రజలు కర్రు కాల్చి నీకు వాత పెట్టడం కోసం సిద్ధంగా ఉన్నారని' శ్రీహరిపై ఆయన విరుచుకుపడ్డారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని వంగపహడ్, హసన్ పర్తిలో కార్నర్ మీటింగ్ ల్లో అరూరి పాల్గొని ప్రసంగించారు.

– అక్షర దర్బార్, హనుమకొండ

ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్

- 12 మంది మావోయిస్టులు మృతి
- ఇద్దరు జవాన్లకు గాయాలు
- ధ్రువీకరించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- నేటి సాయంత్రంతో ముగియనున్న ఎన్నికల ప్రచారం
- ప్రధాన పార్టీల అగ్రనేతల సుడిగాలి పర్యటనలు
- రాష్ట్రాన్ని చుట్టేసిన మోడీ, అమిత్ షా, రాహుల్, ఖర్గే, రేవంత్, కేసీఆర్
- సభలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లతో హోరెత్తిన క్యాంపెయిన్
- క్షేత్రస్థాయిలో ఓటర్ల వద్దకు ఆయా పార్టీ శ్రేణులు
- ప్రచారం పర్వంలో అభ్యర్థుల కుటుంబసభ్యులు సైతం
- మెజార్టీ స్థానాల్లో త్రిముఖ పోరు
- సోషల్ మీడియా ముఖ్య భూమిక
- అంతర్గత పోరుతో కాంగ్రెస్ లో టెన్షన్
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- సోమవారం పోలింగ్ నిర్వహరణకు ఏర్పాట్లు

పోటా పోటీ..!

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

తెలంగాణలో లోకసభ ఎన్నికల ప్రచారానికి శనివారంతో తెరపడనుంది. రాష్టంలోని 17పార్లమెంటు స్థానాలపై ప్రధాన పార్టీలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా జాతీయ స్థాయి నేతలు పోటాపోటీగా తెలంగాణలోని పలు జిల్లాల్లో ప్రచార సభలు నిర్వహించాయి. బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పర్యటించారు. కాంగ్రెస్ క్యాండెట్ల గెలుపు కోసం ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వివిధ రాష్ట్రాల నేతలు జోరుగా తెలంగాణలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నేతల విజయం కోసం ఆ పార్టీ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రాష్ట వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టి గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారంలో భాగంగా ప్రజలను ఆకర్షించడానికి ఫీట్లు ప్రదర్శించారు. అభ్యర్థుల విజయం కోసం వారి వారి కుటుంబ సభ్యులు గ్రామాల్లో పర్యటించి చమటోడ్చారు. మండుటెండలోనూ ఓట్ల కోసం ఓటర్లను కలిసారు. శని,ఆదివారాలు పార్టీలకు కీలకంగా మారాయి.

దేశవ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికలు ఏడు విడుతల్లో జరుగుతుండగా.. రాష్టంలో నాలుగో విడత పోలింగ్ జరగనుంది. ఇందు కోసం గత నెల 18న నోటిఫికేషన్ విడుదల కాగా అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. గత నెల25 వరకు నామినేషన్ల స్వీకరణ జరిగింది. 26న పరిశీలన జరిగింది. గత నెల 29వ తేదీ లోగా నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత వరంగల్ లో 42మంది బరిలో నిలించారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం వరకు ప్రచారానికి గడువు విధించారు. మే13న రాష్ట వ్యాప్తంగా పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సిబ్బందికి విడుతల వారీగా శిక్షణ ఇచ్చారు. వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎన్నికలు నిర్వహించడానికి సర్వసన్నద్ధం అయ్యారు. ఆదర్శ పోలింగ్ కేంద్రాలు, మహిళలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. ఓటింగ్ శాతం పెంచడానికి అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.

బీజేపీ మరోమారు కేంద్రంలో అధికారంలోకి రావడానికి అన్ని ప్రయత్నాలు చేసింది. ఇందుకు అవసరమైన ప్రణాళికతో ముందుకెళ్లింది. టికెట్ల కేటాయింపులోనూ పార్టీ సిద్ధాంతాలను కాస్త పక్కన బెట్టింది. గెలుపే లక్ష్యంగా ముందుకుసాగింది. హైదరాబాద్ లో బీజేపీ అభ్యర్థిని మాధవిలతకు కేంద్రం ప్రత్యేక ఫోర్స్ కేటాయించింది. వరంగల్ ఎంపీ టికెట్ కేటాయింపులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వచ్చిన బలమైన వ్యక్తి ఆరూరి రమేష్ కు బీ ఫారం ఇచ్చింది. రాష్టంలో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగారు. పలుమార్లు తెలంగాణలో నిర్వహించిన ప్రచార సభలు నిర్వహించారు. మోడీతో పాటు జాతీయ స్థాయి నేతలు వివిధ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ లక్ష్యంగా బీజేపీ విమర్శలు గుప్పించింది. బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టింది. రిజర్వేషన్లు తొలగిస్తామని అమిత్ షా చెప్పకున్నా చెప్పినట్లు వీడియో మార్ఫింగ్ చేసిన సంఘటన రాష్టంలో జరగడం దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఈ ఘటనపై కేసులు నమోదయ్యాయి.

ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ టార్గెట్ గా కాంగ్రెస్ సభలు, సమావేశాలు నిర్వహించింది. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శలు చేశారు. రాజ్యాంగాన్ని బీజేపీ రద్దు చేస్తుందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ అంశం దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వెళ్లింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మడికొండ, రేగొండ, వరంగల్, హనుమకొండకు, మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రచారం చేయడానికి వెళ్లారు. బీజేపీ పదేళ్లలో ఏం చేసింది.. గాడిద గుడ్డు చేసిందని వ్యంగ వ్యాఖ్యలు దుమ్మురేపాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని విమర్శించారు. ప్రధానంగా బీజేపీపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులోనూ రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ టికెట్ కడియం కావ్యకు ప్రకటించాక.. ఆమెను కాంగ్రెస్ లోకి ఆహ్వానించి మరీ టికెట్ ఇవ్వడం రాష్ట వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తెలుగు మేనిఫెస్టో రూపొంది ప్రజలను ఆకర్షించుకునే ప్రయత్నం చేశారు.

బీఆర్ఎస్ లోకసభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. కేసీఆర్ మిర్యాలగూడలో బస్సు యాత్ర ప్రారంభించి సిద్ధిపేటలో ముగించారు. మధ్యలో మూడు రోజులు ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. నిబంధనలకు అతిక్రమించి కేసీఆర్ వ్యాఖ్యలు చేశారని 72గంటల పాటు ప్రచారం నిర్వహించకుండా ఎన్నికల అధికారులు వేటు వేశారు. వరంగల్ టికెట్ కడియం కావ్యకు ప్రకటించాక.. ఆమె కాంగ్రెస్ లో చేరడం పార్టీకి తలనొప్పిగా మారింది. ఆ తర్వాత అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరించారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ ప్రాంతాల్లో సభలు, కార్నర్ మీటింగ్ లు నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పొందిన బీఆర్ఎస్.. ఈ లోకసభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు చేయని ప్రయత్నం లేదు. కాంగ్రెస్, బీజేపీల తీరును ఎండగట్టింది. గత పదేళ్లలో రాష్టం అభివృద్ధి జరిగిందటే అది కేసీఆర్ వల్లేనని వారు ప్రధానంగా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ హయాంలో కరెంటు కోతలు లేవని, రైతులను అన్ని విధాల ఆదుకున్నది గులాబీ పార్టీనేని స్పష్టం చేశారు. రైతులకు పంట సాయం అందించడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ప్రధానంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు.

ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు

ఓటు హక్కు వినియోగించుకోవడం
మన బాధ్యత..

ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని బాధ్యతగా భావించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ లోక్ సభ నియోజకవర్గ పరిధి వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబందించి స్వీప్-2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ & ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం శుక్రవారం వరంగల్ బస్ స్టేషన్ లో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మెప్మా సహకారంతో ఓటు హక్కు అవగాహన కోసం బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదవుతోందని, నగర ప్రజలు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి పోలింగ్ శాతాన్ని పెంచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రయాణ ప్రాంగణ ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో తీసుకోవడంతో పాటు ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్లు (ఆర్ పి) వైద్య సిబ్బందిచే ఓటరు అవగాహన ర్యాలీ బస్టాండు నుండి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డీఎంహెచ్వో వెంకటరమణ, డీపీఆర్వో అయాజ్ అలీ, సీడీపీవో విశ్వజ, తహసీల్దార్ ఇక్బాల్, వరంగల్ తూర్పు నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోల రాజేష్ కుమార్, డిపో మేనేజర్లు మోహన్ రావు, సురేష్, మానస, అర్చన, పల్లవి, అఖిల్, టీఎంసీ రమేష్, సీనియర్ సిటిజన్లు రాజేంద్ర ప్రసాద్, మల్లారెడ్డి, సంజీవ రెడ్డి, సిపోలు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని రంగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా పాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హస్తం గూటికి చేరుతున్నారని అన్నారు. బీజేపీకి ఓటు వేస్తే మన భవిష్యత్తును మనమే ఆగం చేసుకున్న వాళ్ళమవుతాం, దేశ భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మండలంలోని ధర్మారావుపల్లె, రుద్రగూడెం గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన 150 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.

గ్రామాల్లో కాంగ్రెస్ నేతల ప్రచారం

అక్షర దర్బార్, సంగెం: సంగెం మండలంలోని లోహిత, షాపూర్ గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాది హామీ కూలీలను కలిసి వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కందగట్ల నరహరి, గుమ్మడి హరిబాబు, అడ్డగట్ల దుర్గారావు, మునుకుంట్ల మోహన్, సత్యం అమృతారావు, కృష్ణ, జగన్నాథం, శ్రీను, సమ్మారావు, ఆంజనేయులు శ్రీహరి, అల్లం రవి, రాజు, సదయ్య ఆయా గ్రామాల అధ్యక్షులు సత్యం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ఎన్టీఆర్ నగర్ లో..

ఎన్టీఆర్ నగర్ లో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

అక్షర దర్బార్, ఏనుమాముల: గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో శుక్రవారం వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు నమ్మబోరని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఈర్ల రాజేందర్, పిట్ట నగేష్, ఆర్మూర్ కుమార్, సంగెపు రవికుమార్, సౌరం అభిలాష్, లాగల్ల భిక్షపతి, ఈర్ల రాజు, కొమ్ము ఎర్రప్ప, ఉర్సు అంజయ్య, ఉబిది సారంగపాణి, కందుల శ్రీనివాస్, వెంకట్ రాజం, యూత్ నాయకులు కస్తూరి భరత్, పిట్ట సుధీర్, జక్కుల ప్రశాంత్ మహిళలు ఎస్కే సైజాబీ, మానుపాటి ఎలేంద్ర, పొద్దుల సరిత, పీరమ్మ, అద్దంకి శోభ, నాంద్రె రమ, బొల్లం భాగ్య, భూతం లక్ష్మి, బస్వ రజిత, ఇట్టబోయిన లక్ష్మి, పుష్ప, గుగులోతు కైలా పాల్గొన్నారు.

చెల్పూర్ లో
బీఆర్ఎస్ ప్రచారం

అక్షర దర్బార్, గణపురం: గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి మారపెల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మూడో వార్డులో ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లూరి చిన్న శ్రీనివాస్, చెల్పూర్ రెండో ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధూకర్, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ దాసరి రవీందర్, మాజీ ఉప సర్పంచ్ ఎండీ రజియా, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మోత్కూరి పవన్, ప్రధాన కార్యదర్శి దొగ్గేల సుధాకర్, మహిళ గ్రామ అధ్యక్షురాలు పొనగంటి ప్రమీల, మాజీ వార్డు సభ్యులు ఎండీ అంజద్ పాషా, పొనగంటి సదయ్య, సీనియర్ నాయకులు పిన్నింటి శ్రీనివాస్ రావు, చీటీ శంకర్ దొడ్డె బాబు, బామండ్లపెల్లి కుమార్, తెలంగాణ టవర్ స్టార్ ఈర్ల రాజు, గండ్ర అభిమాని చీటీ కృష్ణ, బోళ్ల సతీష్, చెన్నూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

కవిత బెయిల్ పిటిషన్ పై విచారణ
ఈ నెల 24కు వాయిదా

అక్షర దర్బార్, ఢిల్లీ: ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. కవిత బెయిల్ పిటిషన్ పై విచారణ ఈ నెల 24కు వాయిదా వేస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగా.. కవిత బెయిల్ పిటిషన్ పై వాదనలకు ఈడీ సమయం కోరడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడనుంది. ఢిల్లీ మద్యం విధానంలో ఈడీ, సీబీఐలు కవితపై నమోదు చేసిన అభియోగాలు కుట్రపూరితం, తప్పుడు కేసులు అని ఆరోపించిన కవిత, రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్ కోసం ప్రయత్నించిన విషయం తెలిసిందే. కాగా.. 1,149 పేజీలతో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. ఆమెకు కింది కోర్టులో న్యాయం దక్కకపోవడంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత శర్మ శుక్రవారం విచారణ చేపట్టారు. లిక్కర్ కేసులో కవితను మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గతంలో ఈ కేసును విచారించిన ట్రయల్ కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) కవిత బెయిల్ పిటిషన్ ను నిరాకరిస్తూ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది. ఈ నేపథ్యంలోనే ఆమె ఢిల్లీ హైకోర్టుకు వెళ్లారు. అయితే పిటిషన్ పై వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత శర్మ విచారణ ఈనెల 24కు వాయిదా వేశారు.

కేజ్రీవాల్ కు బెయిల్

షరతులతో మంజూరు చేసిన సుప్రీంకోర్టు

అక్షర దర్బార్, ఢిల్లీ: మద్యం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మద్యం విధానానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ లభించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం నిమిత్తం జూన్ 1 వరకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. కేజ్రీవాల్‌కు జూన్ 5 వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ ఆయన న్యాయవాది అభిషేక్ సింఘ్వీ చేసిన అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. జూన్ 2న ఆయన లొంగిపోయి తిరిగి జైలుకు వెళ్లాలని స్పష్టం చేసింది. బెయిల్ నిబంధనలను కేజ్రీవాల్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొంది. సీఎం కార్యాలయానికి గానీ, ఢిల్లీ సచివాలయానికి గానీ వెళ్లొద్దని ఆదేశించింది. మద్యం కేసులో తనపై వచ్చిన అభియోగాల గురించి కూడా మాట్లాడొద్దని స్పష్టం చేసింది. అయితే కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంపై ఎలాంటి ఆంక్షలు లేవని ఆయన న్యాయవాది తెలిపారు. మరోవైపు తమ అభిమాన నాయకుడికి బెయిల్ మంజూరు కావడంతో ఢిల్లీలోని ఆప్ కార్యాలయం ఎదుట కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కేజ్రీవాల్ కు అనుకూలంగా నినాదాలు చేశారు.

కార్నర్ మీటింగులో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్

శ్రీహరికి పుట్టగతులుండవ్

- కడియం చరిత్ర ఇక కంచికే
- నిండు మనసుతో నన్ను ఆశీర్వదించండి
- వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్
- గ్రామాల్లో సుడిగాలి పర్యటన

అక్షర దర్బార్, హనుమకొండ:

నా వ్యక్తిత్వం దెబ్బతిసే విధంగా మాట్లాడే ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పుట్టగతులు ఉండవని, ఈ ఎన్నికల్లో కడియం శ్రీహరి చరిత్ర కంచికేనని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. ఇన్నాళ్లు ప్రజలను ప్రలోభాలకు గురి చేసి గద్దె మీద కూర్చున్నావు. ఇప్పుడు అదే ప్రజలు కర్రు కాల్చి నీకు వాత పెట్టడం కోసం సిద్దంగా ఉన్నారని శ్రీహరిపై ఆయన విరుచుకుపడ్డారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని వంగపహడ్, హాసన్ పర్తిలో కార్నర్ మీటింగ్ ల్లో అరూరి పాల్గొని ప్రసంగించారు. మీరు ఆశీర్వదిస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కొట్లాడుతానని, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గత పదేళ్లు మోడీ పాలనలో శాంతి నెలకొంది. మోడీ ప్రభుత్వంలో నాలాంటి వాళ్లు ఎంపీగా ఉంటే మీ సమస్యలన్నీ తీరుస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలో మోడీని, వరంగల్ లో నన్ను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. పేద వర్గాల సమస్యలు తెలిసిన వాడిని. కేంద్రంలో కూడా పేదరికం నుండి వచ్చిన బీసీ బిడ్డ ప్రధాన మంత్రిగా ఉన్నారు. మీ సమస్యలకు పరిష్కారం చూపించగలగే సత్తా ఉన్న పార్టీ బీజేపీ మాత్రమే. నేను వరంగల్ ప్రజలకు కొత్తేమీ కాదు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలు నన్ను ఆదరిస్తున్నారని రమేష్ అన్నారు.

- కావ్యను నమ్ముతలేరు

ఇక్కడ బరిలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రజలకు పెద్దగా తెలియదు. కాంగ్రెస్ నుండి వచ్చే వ్యక్తి కడియం శ్రీహరి బొమ్మ పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తుంది. కడియం శ్రీహరినే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఆయన కూతురుని ఎలా నమ్ముతారని అరూరి విమర్శించారు. కడియం కావ్యను సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా వారి మనిషి అని అంగీకరించడం లేదు. ఎందుకంటే మళ్లీ ఎప్పుడు పార్టీకి వెన్నుపోటు పొడిచి వెళ్తారో అనే భయం ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తంగా తయారైందని ధ్వజమెత్తారు. ప్రజలకు మంచి చేయమని కాంగ్రెస్ కి పట్టం కడితే హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుండని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. వర్దన్నపేట నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందే కనిపిస్తోంది. నన్ను ఒడించడం కొరకు ఎన్ని కుట్రలు చేశారో మీ అందరికీ తెలుసు. మీ కష్ట సుఖాల్లో తోడుగా ఉన్న వాడిని. నా వ్యక్తిత్వం మీ అందరికీ తెలుసు. మీ అందరికీ సేవ చేయడం కోసం బీజేపీ పార్టీ నాకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించింది. నన్ను భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత మీదేనని అన్నారు. వర్దన్నపేట నుంచి 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నాకు ఇచ్చిన మెజారిటీ మళ్లీ తిరిగరాయలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు, రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, హసన్ పర్తి జెడ్పీటీసీ సునీత, కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, బుద్దే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

జాడి కీర్తి మృతి పార్టీకి తీరని లోటు

నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

అక్షర దర్బార్ మల్హర్ : మహా ముత్తరం మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జాడి కీర్తి బాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని, ఆమె మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కీర్తి బాయి స్వగ్రామం పెగడపల్లికి చేరుకున్న మంత్రి ఆమె పార్థీవదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

12 మంది మావోయిస్టులు మృతి

ఇద్దరు జవాన్లకు గాయాలు

ధ్రువీకరించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి

అక్షర దర్బార్, బీజాపూర్: ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా గంగలోర్ పీఎస్ పరిధిలోని పిడియా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. పిడియా అటవీ ప్రాంతంలో మావోయిస్టు అగ్ర నేతలు సమావేశమయ్యారనే ఖచ్చితమైన సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఇరువర్గాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందగా, ఇద్దరు జవాన్లు గాయపడినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు దేవ్ ధ్రువీకరించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా, మృతి చెందిన మావోయిస్టుల్లో, భద్రతా బలగాల ఆధీనంలో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలంలో పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

కాంగ్రెస్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది..

- కాళేశ్వరం పేరిట బీఆర్ఎస్ లూటీ చేసింది

- ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజం

అక్షర దర్బార్, నారాయణపేట/హైదరాబాద్ : గత పదేళ్లు కాళేశ్వరం పేరిట బీఆర్ఎస్ రాష్ట్రాన్ని లూటీ చేసుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట దోచుకుంటున్నదని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని కులాల పేరిట, మతాల పేరిట విభజించాలని చూస్తోందని ప్రధాని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా నారాయణపేటలో, హైదరాబాద్ లో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభల్లో ప్రధాని మోడీ ప్రసంగించారు. మోడీ గ్యారంటీ అంటే అభివృద్ధికి గ్యారంటీ, మోడీ గ్యారంటీ అంటే దేశ భద్రతకు గ్యారంటీ అని, మోడీ గ్యారంటీ అంటే విశ్వవేదికపై భారత గౌరవానికి గ్యారంటీ, మోడీ గ్యారంటీ అంటే ఇచ్చిన హామీలు నెరవేరతాయని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని ప్రధాని పేర్కొన్నారు. తాము ఇచ్చిన నిధులు అవినీతి ఏటీఎంలోకి వెళ్లాయని ఆయన దుయ్యబట్టారు. ఆర్ఆర్ ట్యాక్స్ విషయంలో తాను ఎవరి పేరు చెప్పలేదని, అయినప్పటికీ ఆర్ఆర్ ట్యాక్స్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారని ప్రధాని పేర్కొన్నారు. మతపరమైన రిజర్వేషన్లు ఇస్తే, మతమార్పిడులు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచేటప్పుడు దానికి అడ్డుపడింది కాంగ్రెస్ పార్టీయేనని, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రయత్నించిందని దుయ్యబట్టారు. ముస్లిం రిజర్వేషన్ల కోసం ఎంతో కృషి చేస్తున్న కాంగ్రెస్, ఎస్సీల రిజర్వేషన్లను పట్టించుకోవట్లేదని మండిపడ్డారు.



కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి

-కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని భూపాలప ల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగులో ఆయన మా ట్లాడారు. వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాంనర్సింహారెడ్డి, దొమ్మాటి సాంబయ్య, అయిత ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు సాయంత్రం నుంచి

వైన్స్ షాపులు బంద్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : లోకసభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 48 గంటల పాటు మద్యం దుకాణాలు మూసి వేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్త ర్వులు జారీచేశారు. ఈ నెల 11 సాయం త్రం 5 గంటల నుంచి 13న సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి వేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎవరైనా ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

పరకాలలో

పోలీసుల ఫ్లాగ్ మార్చ్..

అక్షర దర్బార్, పరకాల : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పరకాల పట్టణంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి పరకాల బస్టాండ్ వరకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సీఐ రవిరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.